NARAYANA
SPECIALITY HOSPITAL

# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 07 / సంచిక : 04 / నవంబర్ - 2019 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం

## పేగులో పూతకు అడ్డుకట్ట వేయొచ్చు

**'పొట్ట ఓ సంశయాల పుట్ట'**
**ఓ పూట ఎక్కడో నొప్పిగా ఉంటుంది, మరోపూట తిన్నది అరిగినట్టనిపించదు, ఒక్కోరోజు ఎందుకో బరువుగా, బిగువుగా అనిపిస్తుంది. ఉన్నట్టుండి ఏదో మెలితిప్పుతున్నట్టు బాధ, లేదంటే లోపల ఏదో గడబిడ. విరేచనాలు పట్టుకుంటాయి. ఇలా పొట్టలో వచ్చే ప్రతి మార్పూ...... ఎందుకో, ఏమిటో అర్థంకాక మనసును విపరీతంగా తొలుస్తుంది. చిన్నా చితకా నొప్పులూ, బాధలూ.... సంశయాలూ, సంకోచాలు సహజమే వాటి గురించి మరీ అంతగా అందోళన చెందాల్సిన పని లేకపోవచ్చు, కానీ కొన్నిసార్లు పొట్టలో మొదలయ్యే ఉపద్రవాలు.... ఎంతకీ వీడకుండా వేధిస్తూనే ఉంటాయి. వీటిని ఎట్టి పరిస్థితిలో విస్మరించటానికి లేదు. ముఖ్యంగా దీర్ఘకాలం విరేచనాలు వేధిస్తుంటే దాన్ని అస్సలు నిర్లక్ష్యం చెయ్యకూడదు.**

- ప్రేగుపూత జన్యుపరంగా, వంశపారంపర్యంగా కూడా రావొచ్చు
- ప్రేగుల్లో వాపు, పూత తీవ్రమైతే శరీరంలోని ఇతర భాగాలు దెబ్బతినొచ్చు.
- నెల రోజులకు మించి విరేచనాలు బాధిస్తే సమస్య తీవ్రమని గుర్తించవచ్చు.



విరేచనాలు, కడుపునొప్పి వంటి బాధలు దీర్ఘకాలం వేధిస్తున్నాయంటే పేగుల్లో తలెత్తుతున్న ఇబ్బందికర మార్పులేవో దానికి కారణం కావచ్చు. ముఖ్యంగా పెద్దపేగుల్లో తలెత్తే వాపు, పూత వ్యాధులు ఇటువంటి బాధలనే తెచ్చిపెడతాయి. వీటినే 'ఇన్‌ఫ్లామెటరీ బవెల్ డిసీజస్' అంటారు. ఒకప్పుడు ఖచ్చితంగా నిర్ధారించుకునే మార్గం లేక వీటిని 'అమీబియాసిస్' వంటి సమస్యలుగా భావించి ఏవేవో వైద్యాలు చేసేవారు. మన పొట్ట లోపల ఏం జరుగుతుందో, సమస్యలకు మూలాలు ఎక్కడున్నాయో పరిశీలించే వెసులుబాటు లేని రోజుల్లో ఈ రోగులు అనుభవించిన ఆవేదనకు అంతులేదు.

కానీ.... ఇప్పుడు పరిస్థితి సమూలంగా మారిపోయింది. మన పొట్ట ఏమాత్రం మిస్టరీల పుట్ట కాదు, సిగ్మాయిడోస్కోపి, కొలనోస్కోపి, డబుల్ బెలూన్ ఎంటరోస్కోప్, క్రోమో ఎండోస్కోపి వంటి వాటితో మన పేగులను ఆమూలాగ్రం, అణువణువూ క్షుణ్ణంగా పరీక్షించే సదుపాయం ఉందిప్పుడు. ఫలితంగానే పెద్ద పేగుల్లో పూత, వాపు, పుండ్లు, క్షయ వంటి సమస్యలను ఇప్పుడు ఖచ్చితంగా నిర్ధారించి వైద్యం చేయ్యటం సాధ్యపడుతోంది. వైద్య రంగం సాధించిన అత్యాధునికమైన పురోగతి ఇది.

ఆధునిక పరిజ్ఞానం బాగా అందుబాటులోకి రావటంతో దీర్ఘకాలికంగా విరేచనాల సమస్యలతో బాధపడుతున్న వారిలో ఎక్కువ మందిని పరిశీలించినప్పుడు వారికి పేగు పూత, వాపు (ఇన్‌ఫ్లామెటరీ బవెల్ డిసీజెస్) ఉంటోందని బయటపడుతోంది. పేగుల్లో క్షయ కూడా ఎక్కువగానే కనబడుతోంది.

పెద్దపేగు పూత, వాపు రకరకాలుగా ఎన్నో రూపాల్లో ఉండొచ్చు. పెద్దపేగు లోపలి గోడలు ఎర్రగా వాచి.... పూసినట్లవటం, పుండ్లు పడటం... వాటి నుంచి రక్తస్రావం అవుతుండటం... వీటన్నింటినీ కలిపి పూత వ్యాధులు (ఇన్‌ఫ్లామెటరీ బవెల్ డిసీజస్) గా వరిగణిస్తారం. వీటిలో ముఖ్యంగా చెప్పకోవాల్సింది రెండు రకాలు 1. అల్సరేటివ్ కోలైటిస్. దీనిలో పేగుల్లో పూత, వాపుతోపాటు పేగుల గోడలకు పుండ్లు కూడా పడుతుంటాయి. కానీ ఇది చాలా వరకూ పెద్దపేగుకు మాత్రమే పరిమితమవుతుంది. 2. క్రాన్స్ వ్యాధి. దీనిలో ప్రధానంగా కనబడేది పేగుల్లో పూత, వాపు. ఇది పేగుల్లో ఎక్కడైనా రావచ్చు. ఇక రెండూ కాకుండా పేగుల్లో క్షయ (టీబీ) కూడా రావచ్చు. వీటన్నింటిలోనూ కూడా ముఖ్యంగా కనిపించే లక్షణాలు... కడుపునొప్పి, దీర్ఘకాలం విడవకుండా వేధించే విరేచనాలు. వీటిని నిర్లక్ష్యం చేస్తే పేగులు దెబ్బతిని.... తీవ్ర వరిణామాలు తలెత్తుతాయి. కాబట్టి విడవకుండా విరేచనాలు వేధిస్తుంటే తప్పనిసరిగా ప్రత్యేక నిపుణులైన వైద్యులను సంప్రదించి మరిన్ని పరీక్షలు చేయించుకుని, సమస్యను ఖచ్చితంగా నిర్ధారణ చేయించుకుని, చికిత్స తీసుకోవటం అవసరం.



డా॥ తిరునావుక్కరసు
ప్రొఫెసర్ & హెచ్‌వోడి
సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజి విభాగం
నారాయణ హాస్పిటల్

### లక్షణాలు ఏమిటి :

విరేచనాలు, రక్తం పడటం, కడుపు నొప్పి, జ్వరం, తీవ్రఅలసట, బరువు తగ్గి

మిగతా... 2లో

## ఒత్తిడిని చిత్తు చేయవచ్చు



**వ్యాకులత లేదా డిప్రెషన్ మానసిక రుగ్మతలలో ముందుగా చెప్పుకోవలసిన వ్యాధి. ఈ వ్యాధికి గురి అయ్యే వారి సంఖ్యా చాలా ఎక్కువ. మనిషి మానసిక స్థాయిల్లో కొన్ని ప్రత్యేక లక్షణాలతో కూడి సంభవించే వ్యాధి "డిప్రెషన్" దీనికి లోనైన వ్యక్తులు దైనందిన జీవితంలో ఏ పనిని సమర్థవంతంగా నిర్వహించలేరు.**



డా॥ వి.వి శేషమ్మ
ప్రొఫెసర్ & హెచ్‌వోడి
మానసికవ్యాధుల చికిత్సా విభాగం
నారాయణ హాస్పిటల్



డా॥ ఆనంద్ రెడ్డి
అసోసియేట్ ప్రొఫెసర్
మానసికవ్యాధుల చికిత్సా విభాగం
నారాయణ హాస్పిటల్



డా॥ షేక్ సుబహాని
అసిస్టెంట్ ప్రొఫెసర్
మానసికవ్యాధుల చికిత్సా విభాగం
నారాయణ హాస్పిటల్

కొన్ని ప్రత్యేక కారణాలు :

దు:ఖము, నైరాశ్యం, అమితంగా ప్రేమించే వ్యక్తిని కోల్పోవడం. డిప్రెషన్‌కు లోనుకావడానికి అనేక కారణాలు ఉన్నాయి. వాటిలో ప్రధానమైనవి ఆరోగ్య సమస్యలు, పరీక్షలలో ఫెయిల్ కావడం, ఆత్మీయులు మృతి చెందడం, ఆర్థిక ఇబ్బందులు మొదలైనవి. మనిషి వ్యాకులతకు లోను చేస్తాయి. ఇటువంటి సంఘటనలు ప్రతి వ్యక్తి జీవితంలో ఎప్పుడోఒకసారి అనుభవిస్తూనే ఉంటాడు. అటువంటి సందర్భాలలో ఆవేదన చెందడం సహజమే. ఏ ఒక్కరి జీవితం ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలనుకోవడం పొరపాటు. విచారము, దిగులు కలుగని వ్యక్తులు సమాజంలో ఉండకపోవచ్చు. మనసు దిగులుగా ఉన్నంత మాత్రాన, సంతోషం లేనంత మాత్రాన ఆ వ్యక్తి డిప్రెషన్‌కు లోనయ్యాడని భావించకూడదు.

మిగతా... 2లో

2వ పేజీలో... యూరాలజి సదస్సు యాంత్రిక విజయం
3వ పేజీలో... గుండెవ్యాధులు, ఇన్‌ఫెక్షన్ తెలుసుకుందాం..
4వ పేజీలో... జెయింట్ బ్రెయిన్ ట్యూమర్
5వ పేజీలో... ప్రశ్నా - సమాదానం
6వ పేజీలో... సంక్షిప్త సమాచారం

# పేగులో పూతకు అడ్డుకట్ట వేయొచ్చు

మొదటి పేజి తరువాయి

పోవటం, ఆకలి మందగించడం, మల ద్వారం చుట్టుపక్కల పుండ్లు. చాలా మందిలో ఈ లక్షణాలు ఓ మోస్తరుగానే ఉంటాయి. కొద్దిమందిలో మాత్రం తరచూ జ్వరం, రక్తంతో కూడిన విరేచనాలు, వికారం, భరించరాని కడుపునొప్పి ఉంటాయి. అల్సరేటివ్ కోలైటిస్‌లో విరేచనాల బాధ ఎక్కువ, క్రాన్స్ డిసీజ్‌లో కడుపునొప్పి బాధ ఎక్కువ.

## పేగులకే పరిమితమా ?


ఎందుకలా జరుగుతుందో ఇప్పటి వరకూ స్పష్టమైన కారణం తెలియదుకానీ... పేగుల్లో వాపు, పూత మొదలైనప్పుడు దీనివల్ల ఒంట్లోని ఇతరత్రా అవయవాలు కూడా ప్రభావితమవుతున్నాయని వైద్యులు గుర్తించారు. ముఖ్యంగా: కళ్లు ఎర్రబడి వాచడం, అరుదుగా చూపు మందగించడం, చర్మం మీద నొప్పితో బుడిపెలు, లేదంటే లోతుగా పుండ్లు పడటం, మోకాలు కీళ్లు, వెన్నుపూసలకు ఆర్థ్రైటిస్ రావచ్చు. ముఖ్యంగా 'ఆంకిలోజింగ్ స్పాండిలైటిస్' రకం వెన్ను బాధలు, ఎముకలు బోలుగా తయారయ్యే ఆస్టియోపొరోసిస్ ఎక్కువ.... పైత్యరస నాళం మూసుకుపోవడం వంటి కొన్ని రకాల లివర్ సమస్యలు. పేగుల్లో వాపు, పూత బాధితుల్లో రక్తహీనత, కిడ్నీలో రాళ్ల బాధ ఎక్కువగా కనబడుతున్నాయి.

## ఎందుకొస్తుందీ పూత ?

పేగులకు వాపు, పూత వ్యాధులు ఎందుకు వస్తాయో ఖచ్చితంగా చెప్పటం కష్టం. జన్యుపరంగా వంశంలో ఇంతకు ముందు ఉన్నవారికి రావచ్చు. ముఖ్యంగా క్రాన్స్ వ్యాధి జన్యుపరంగా వచ్చే రకం. తల్లిపాలు లేకుండా పోతపాల మీద పెరగటం, రోగ నిరోధక వ్యవస్థ పొరపాటున పేగుల మీద దాడి చెయ్యటం, పేగుల్లో హైడ్రోజన్ సల్ఫైడ్ వంటి రసాయనాలు స్థాయులు ఎక్కువగా ఉండటం.. ఇటువంటి వన్నీ దోహదం చేస్తుండవచ్చు. ఖచ్చితమైన కారణం తెలియదు కాబట్టి ఈ పూత వ్యాధులు రాకుండా ముందే నివారించుకోవడం కష్టం.

## పరీక్షలు ఎందుకు ?

కొంత కాలంగా విడవకుండా విరేచనాలు అవుతున్నప్పుడు లోతుగా పరీక్షించాల్సిన అవసరం ఏమిటి ? అన్నది కీలకమైన ప్రశ్న.




ఆ విరేచనాలకు కారణం పేగుల్లో వాపు, పూత, పుండ్ల వంటివి కారణమా ? అన్నది ముందే గుర్తిస్తే వెంటనే చికిత్స ఆరంభించి అవి ముదిరిపోకుండా చూడొచ్చు. ఈ సమస్యలు ముదిరితే కడుపులో బాధలు తీవ్రతరం కావటమే కాకుండా పేగులు మూసుకుపోవడం, లేదా పేగులు సన్నబడిపోవటం, ఆపరేషన్ చేసి పేగుల్లో ఆ భాగాన్ని తొలగించాల్సిన పరిస్థితి కూడా రావచ్చు. కొన్నిసార్లు పెద్దపేగుల్లో ఈ పూత వ్యాధులు క్యాన్సర్‌కు కూడా కారణమవుతున్నాయని గుర్తించారు. కాబట్టి వీటిని సత్వరమే గుర్తించి ముదరకుండా నియంత్రించటం చాలాచాలా అవసరమని గుర్తించాలి.

## ఆహారం :

పేగు పూత బాధితులు సాధారణ ఆహారం తీసుకోవచ్చు. కొందరికి పాల పదార్థాలు ఇబ్బంది పెడతాయి, వారు వీటిని మానేస్తే మేలు, క్రాన్స్ వ్యాధి బాధితులు మాత్రం పీచు తక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి.

## అల్సరేటివ్ కోలైటిస్ :

పెద్దపేగు లోపల వాపు, పూతతోపాటు పుండ్లు కూడా పడుతాయి. చాలా వరకూ పెద్దపేగులకు మాత్రమే పరిమితమవుతుంది. 15-40 ఏళ్ల మధ్య వయసున్న వారికి ఎక్కువ, స్త్రీపురుషులు ఇరువురిలో కనబడుతుంది. దీర్ఘకాలం నిర్లక్ష్యం చేస్తే రక్తస్రావం కావటం, పెద్దపేగు ఉబ్బిపోవటం, రంధ్రాలు పడటం, క్యాన్సర్ వంటి దుష్ప్రభావాలుంటాయి.


## చికిత్స :

ఇది కొంతకాలం తగ్గుతూ, కొంతకాలం ఉధృతమయ్యే రకం కాబట్టి దీర్ఘకాలం చికిత్స తప్పదు. దీనికి ప్రధానంగా మెసలాజైన్ వంటి అమినోశాల్సిలేట్లు, రోగనిరోధక వ్యవస్థను అణిచిపెట్టి ఉంచే అజిథియోప్రైన్ వంటి ఇమ్యూనో సప్లిమెంట్లు సిఫార్సు చేస్తారు. సమస్య తీవ్రంగా ఉండి మందులతో ప్రయోజం లేని కొందరికి సర్జరీ చేసి ప్రభావితమైన ఆ పేగు భాగాన్ని తొలగించాల్సిన అవసరం కూడా వస్తుంది.

## క్రాన్స్ వ్యాధి :

ప్రధానంగా కనబడేది పేగుల్లో పూత, వాపు. ఇది పేగుల్లో ఎక్కడైనా రావొచ్చు. 20-30 ఏళ్ల మధ్య వయస్సులో ఎక్కువ. పొగతాగే వారిలో ముప్పు ఎక్కువ. నిర్లక్ష్యం చేస్తే చిన్నపేగు మూసుకుపోవడం, మలద్వారం చుట్టుపక్కల చీము గడ్డలు, రంధ్రాలు పడటం, పేగులకు రంధ్రాలు పడటం, రక్తహీనత, పోషకాహార లోపం వంటివి ముంచుకొస్తాయి.

చికిత్స: పూర్తిగా నయం చెయ్యటం కష్టం. కానీ పేగుల్లో వాపు, జ్వరం, విరేచనాల వంటివి తగ్గించి వ్యాధిని




నియంత్రణలో పెట్టవచ్చు. మందులతో ప్రయోజనం లేకపోతే సర్జరీ చేసి వాపు ఉన్న పేగు భాగాన్ని తీసెయ్యాల్సి ఉంటుంది. కానీ దురదృష్టవశాత్తు కొంతకాలనికి ఆ పక్క భాగంలో మళ్లీ వాపు కనబడే ప్రమాదం ఉంటుంది.

పేగుల్లో క్షయ : పేగుల్లో క్షయ ఎవరికైనా రావొచ్చు. మన దేశంలో మరీ ఎక్కువ దీని లక్షణాలు చాలా వరకూ పేగుపూత, వాపు లక్షణాల్లాగే ఉంటాయి. కాబట్టి దీన్ని ఐబీడి నుంచి పూర్తి భిన్నంగా గుర్తించాల్సి ఉంటుంది. చిన్నపేగు, పెద్దపేగు కలిసే చోట ఎక్కువగా కనబడుతుంటుంది. నిర్ధారణ ఖచ్చితంగా చేసి వీరికి క్షయ మందులు వాడితే సంపూర్ణంగా తగ్గిపోతుంది.

---

మొదటి పేజి తరువాయి

# ఒత్తిడిని చిత్తు చేయవచ్చు

## కారణాలు :

డిప్రెషన్ అనేది వంశపారంపర్యంగా వచ్చే జబ్బు. డిప్రెషన్‌కు కారణమయ్యే కారణాలు మానసికమైనవి మాత్రమే కానవసరం లేదు. ఇన్‌ఫెక్షన్, ఫ్లూ తదితర వైరస్ వ్యాధులు మొదలైనవి కూడా తాత్కాలికంగా డిప్రెషన్‌కు కారణమౌతుంటాయి. డిప్రెషన్‌కు లోనయ్యే నైజం ఉన్న వ్యక్తులకు ఆత్మహత్యాన్యూనతా భావం ఎప్పుడూ పీడిస్తూ ఉంటుంది. వీరిలో నిరాశ అత్యధికం గా ఉంటుంది. ఏ విషయాలపై ఆసక్తి ఉండదు. డిప్రెషన్ లక్షణాలు అందరిలోనూ ఒకే విధంగా ఉండవు. కొంత మందిలో నిద్ర తక్కువ అయితే, మరి కొంత మందిలో నిద్ర ఎక్కువగా ఉంటుం ది. కొందరిలో ఆకలి ఎక్కువైతే... మరి కొందరిలో ఆకలే ఉండదు. మానియాడిప్రెషన్ అనే మరోరకం డిప్రెషన్‌కు గురైన వారికి విపరీత మైన ఆవేశం ఉంటుంది. వీరు కొంతసేపు విపరీతంగా కృంగిపోయి ఉంటారు. మరికొంత సేపు ఎంతో ఆనందంగా కనిపిస్తారు. డిప్రెషన్‌కు గురైన వ్యక్తుల్లో కనిపించే మరో తీవ్ర పరిణామం "ఆత్మహత్యా తలంపు". జీవితం వృధా అనే ఆలోచన వీరి మదిలో అధికంగా ఉంటుంది. యవ్వన దశలో డిప్రెషన్‌కు గురైన వ్యక్తులు ఎక్కువగా ఆత్మహత్యలకు పాల్పడుతుంటారు. డిప్రెషన్ గురైన వ్యక్తులకు మానసిక వైద్య నిపుణులతో చికిత్స తీసుకోవడం మంచిది.

## కొన్ని లక్షణాలు :

నిద్రపట్టకపోవడం, భయము, ఎకాంత జీవనము, మానసిక అస్థిరత, అలసట, అనాసక్తి, విసుగు, కోపము, ఆలోచించలేకపోవడము, బరువు తగ్గడం, జీవితము వ్యర్ధమనే భావన, రోజంతా విచారముగా కనిపించడం. చనిపోవాలనిపించడం.

## చికిత్స :

భావనల వ్యక్తీకరణ: డిప్రెషన్‌కు గురైన వ్యక్తి తనకు అత్యంత సన్నిహితంగా ఉన్న వ్యక్తులతో తన భావనలను పంచుకోవాలి. స్వల్ప స్థాయి డిప్రెషన్ కేసులలో ఈ విధమైన చర్య ఉపయుక్తంగా ఉంటుంది. ఉదాహరణకు వివాహ బంధానికి సంబంధించిన సమస్యల వలన డిప్రెషన్‌కు గురయితే కౌన్సిలింగ్ విధానము ద్వారా సమస్యను పరిష్కరించి, డిప్రెషన్ నుంచి బైటకు తీసుకురావటానికి అవకాశము ఉంటుంది.

## మందులు :

డిప్రెషన్‌కు గురైన రోగులకు యాంటి డిప్రెసెంట్ ఔషదాల ద్వారా చికిత్స చేస్తారు. ఈ ఔషదాలు సురక్షితమైనవి, ఎంతో శక్తివంతంగా పనిచేస్తాయి. ఈ ఔషదాలకు అలవాటు పడడం జరగదు. వాటి వలన దుష్ఫలితాలు సంభవించవు. దైనందిన కార్యకలాపాల నిర్వహణకు ఎలాంటి ఆటంకం కలిగించవు. అయితే ఈ మందులను ఇతర మందులతో కలిపి తీసుకున్నపుడు కొన్ని ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముంది కనుక వీటిని వాడవలసి వచ్చినపుడు వైద్యుని పరిరక్షణలో ఉపయోగించడం మంచిది. డిప్రెషన్‌కు గురైన వ్యక్తులు సాధారణ చికిత్సా ప్రక్రియలకు స్పందించని సమయంలో కొన్ని ప్రత్యేక చికిత్సలు అవసరం అవుతాయి. ఇటువంటి వారిని సైకియాట్రిస్టుల వద్దకు చికిత్సకు తీసుకువెళ్లాల్సి ఉంటుంది. సైకియాట్రిస్టుల వద్దకు తీసుకువెళ్లి నంతమాత్రాన వారిని పిచ్చివాళ్లుగా జమకట్టాల్సిన అవసరంలేదు.

## స్వయం సహాయం :

డిప్రెషన్‌కు గురైన వారు తాము ఏ సహాయం చేసుకోగలుగుతారనే అంశాన్ని కూడా పరిశీలిద్దాం. నిశ్శబ్ధంగా ఉండవద్దు. ఒక వ్యక్తి డిప్రెషన్‌కు గురి కావడమనేది చాలా నెమ్మదిగా సాగుతున్నపుడు ఆ వ్యక్తి ప్రవర్తనలో వచ్చే మార్పులను అతడి/ఆమె కుటుంబ సభ్యులు కూడా దానిని గుర్తించలేకపోవచ్చు. అటువంటి సమయాల్లో ఆ వ్యక్తి మౌనం వీడి తన భావోద్వేగాలను వివరించడం ఎంతో ఉపయోగ కరంగా ఉంటుంది.

## ఉపయుక్తమైన పనులుచేయడం:

**డిప్రెషన్ నుంచి బయటపడటానికి శరీరానికి, మనస్సుకు ఉపయోగకరంగా ఉండే కొన్ని రకాల చర్యలు చేపట్టవచ్చు. ఉదాహరణకు నడక వంటి వ్యాయామ ప్రక్రియ చేపట్టవచ్చు. మందిరాలకు వెళ్లి రావచ్చు. స్నేహితులతో కొంతసేపు ముచ్చటించవచ్చు. ఇది నయం కాదేమో అనే భావన కలగనీయకూడదు. భోజనం చేయాలని అనిపించకపోయినా సమతులాహారం తీసుకోవడం అత్యవసరం. మద్యాన్ని సేవించాలని, నిద్రమాత్రలను వేసుకోవాలనే భావనను దరిచేరనీయవద్దు. డిప్రెషన్‌కు లోనైనపుడు దానిని నయం చేయవచ్చునని గుర్తుంచుకోండి.**

## ప్రథమ చికిత్స :

డిప్రెషన్‌కి కారణమైన అంశాన్ని తెలుసుకొని... దానికి దూరంగా ఉండడం, ఉంచడం, కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు ఉండాలి.. కలిసి మెలసి ఆత్మీయంగా ఉండాలి, అన్ని వేళలా డిప్రెషన్‌కు లోనైన వ్యక్తికి... తనకు నచ్చిన వ్యక్తి తోడుగా ఉండాలి. మంచి సైకియాట్రిక్ డాక్టరును సంప్రదించి సరియైన వైద్యం తీసుకోవాలి.

## కుంగుబాటు (డిప్రెషన్) మీద అపోహలు

కుంగుబాటు (డిప్రెషన్) మీద చాలా అపోహలున్నాయి. ఇది స్త్రీలకే వస్తుందని కొందరు భావిస్తుంటారు. ఒకసారి మొదలైతే అది జీవితాంతం వెంటాడుతుందని మరికొందరు అనుకుంటారు. అస్సలు వీటిల్లోని నిజమెంత ?

**అపోహ** : కుంగుబాటు అనేది బలహీనతకు సూచిక
నిజం: కానే కాదు. ఇది ఒక మానసిక రుగ్మత. ఆత్మీయులు, సన్నిహితులు మరణించడం వంటి సంఘటనలు ఎదురుకావడం తోపాటు. జన్యుపరమైన అంశాలు కూడా కారణమవుతాయి.

**అపోహ:** కుంగుబాటు స్థితినుంచి చాలామంది తమకు తాముగానే బయటపడతారు. చికిత్స తీసుకోవాల్సిన అవసరం లేదు.
**నిజం :** ఇది చాలా తీవ్రమైన ఆరోగ్య సమస్య. మందులు, కౌన్సిలింగ్ వంటి పద్ధతులతో చికిత్స తీసుకోవడం తప్పనిసరి. నిపుణుల సూచనల మేరకు పూర్తికాలం చికిత్స తీసుకోకపోతే కుంగుబాటు లక్షణాలు తిరగబెట్టే ప్రమాదమూ ఉంది.

**అపోహ** : కుంగుబాటును తగ్గించే మందులు ప్రభావం చూపకపోతే ఇక అవి ఎప్పటికి పనిచేయవు.
**నిజం:** సాధారణంగా వీటిని వాడటం మొదలెట్టిన 2-4 వారాల తరువాత ప్రభావం కనిపిస్తుంటుంది. దీనిని గుర్తించటానికి కొంత సమయం పడుతుంది.

**అపోహ** : ఇది కేవలం మహిళలకే వస్తుంది.
**నిజం:** కుంగుబాటు పురుషులకు వస్తుంది. కాకపోతే మగవారిలో కన్నా స్త్రీలలో అధికం.

**అపోహ** : డిప్రెషన్ కూడా అప్పుడప్పుడూ మూడ్ మారటం లాంటిదే.
**నిజం:** మూడ్ మారటమనేది ఒక ట్రెండురోజులు మాత్రమే ఉంటుంది. అయితే డిప్రెషన్ దీర్ఘకాలం వేధించే సమస్య. ఇది చదువులు, ఉద్యోగాల్లో ముందుకు వెళ్లకుండా చాలా చిక్కులు తెచ్చిపెడుతుంది.

# మూర్ఛ వ్యాధికి బెదరొద్దు



**మూర్ఛవ్యాధి అనేది అన్ని వయస్సులు మరియు జాతులకు చెందిన లక్షలాది మందిని ప్రభావితం చేస్తున్న తీవ్రమైన నాడీసంబంధిత వ్యాధి.**

**ఇది మెదడు కణాలలో పెరిగిన కార్యకలాపాల కారణంగా ఏర్పడే కొంకర్లు, ఫిట్స్ అని కూడా పిలువబడి ఇది పునరావృత్త మయ్యే మూర్ఛలక్షణం కలిగి ఉంటుంది.**

మూర్ఛవ్యాధిలో సాధారణ మెదడు పనితీరు ఒడిదుడుకులకు లోనవుతుంది, ఫలితంగా కొంకర్లు పోవడం, అసంకల్పిత కండరాల ఈడ్పులు, కొంత సంవేదనలు, అసాధారణ ప్రవర్తన మరియు చివరకు స్పృహ తప్పి పడిపోవడం జరుగుతుంది.

## ➤ రకాలు మరియు లక్షణాలు

మూర్ఛవ్యాధి ప్రధానంగా రెండు ముఖ్య రకాలుగా వర్గీకరించబడ్డాయి.

ఫోకల్ సీజర్స్ అనికూడా పిలువబడే పాక్షిక మూర్ఛలు అసాధారణ కార్యకలాపం మెదడులోని ఒక స్థానిక ప్రదేశానికి పరిమితమైనపుడు సంభవిస్తాయి.

**పాక్షిక మూర్ఛలు తిరిగి రెండు రకాలుగా వర్గీకరించబడ్డాయి.**

సరళ పాక్షిత మూర్ఛ– సరళ పాక్షిక మూర్ఛలో వ్యక్తి స్పృహలో ఉంటారు మరియు సంతోషం, విచారం మరియు వికారం లాంటి వింత అనుభూతులు లేక సంవేదనలు అనుభవిస్తారు.

సంక్లిష్ట – సంక్లిష్ట పాక్షిక మూర్ఛలో వ్యక్తి స్పృహ తప్పటం జరుగుతుంది ఇంకా వింతగా కళ్ళు ఆర్పుట ఒక వలయాకారంగా నడవటం, మూతి కదలికలు ఒకవైపులాగినట్లు ఉంటాయి.

సాధారణీకరించ బడిన మూర్ఛలు – సాధారణీకరించబడిన మూర్ఛ అనేది మొత్తం మెదడును ప్రభావితం చేసే అసాధారణ కార్యకలాపాన్ని తెలుపుతుంది. ఇది మొత్తం శరీరాన్ని కూడా ప్రభావితం చేయగలదు. దీనివలన మూర్ఛ మూలాన్ని ఖచ్చితంగా కనుగొనటం సాధ్యం కాకపోవచ్చు మరియు ఇది అబ్సెన్స్, టోనిక్, మయోక్లోనిక్, అటోనిక్ మరియు టోనిక్-క్లోనిక్ మూర్ఛలు లాగా వివిధ రకాలుగా వర్గీకరించబడ్డాయి.

## కారణాలు

- మూర్ఛవ్యాధి రావడానికి గల ప్రధాన కారణాలు.
- ప్రమాదం వలన లేక ప్రసవ సమయంలో తలకు గాయాలు
- స్ట్రోక్, సాధారణంగా మినిస్ట్రోక్ అని పిలువబడే ట్రాన్సియెంట్ ఇషఫీక్ అటాక్స్
- మెదడులో కంతులు
- మెదడు అభివృద్ధిలో అసాధారణతలు
- మెదడులో చీముగడ్డ
- హెచ్ఐవి సంక్రమణ

## రోగ నిర్ధారణ


వాస్తవంగా ఉదంతం జరిగినపుడు గమనించే అవకాశం డాక్టరుకు లభించడం అరుదు కాబట్టి మూర్ఛకు ముందు మరియు తరువాత జరిగే ఉదంతాల సవివరణ అనేది చాలా కీలకమైనది.

రోగనిర్ధారణకు సహాయపడటానికి చేసే కొన్ని పరీక్షలు.

- రక్తపరీక్షలు
- ఎలెక్ట్రోఎన్స్‌ఫాలోగ్రఫీ (EEG)
- కంప్యూటరైజ్డ్ యాక్సియల్ టోమోగ్రఫీ
- సిటి స్కాన్ లేక మాగ్నటిక్ రిసోనాన్స్ ఇమేజింగ్ (MRI)

## మూర్ఛవ్యాధికి ప్రథమ చికిత్స

- మూర్ఛ సమయంలో రోగికి సహాయం అందించేటప్పుడు ప్రథమ చికిత్స అందించేవారు క్రింది విషయాలను మనస్సులో ఉంచుకోవాలి.
- ప్రశాంతంగా ఉండండి
- రోగి నోటి లోపల ఏ వస్తువును పెట్టకండి




- లాలాజలం బయటికి ప్రవహించేలా మూర్ఛ తరువాత రోగిని పక్కకు తిప్పండి.
- రోగిని పడుకోబెట్టండి మరియు చుట్టుపక్కల పదునైన వస్తువులు లేకుండా తీసివేయడం.
- రోగి యొక్క బిగుతుగా ఉండే దుస్తులు బెల్టు మరియు నెక్ టై వదులు చేయండి, వారు కళ్లజోడు ధరించి ఉంటే దానిని తీసివేయండి.



**డా॥ N.S. సంపత్ కుమార్**
**న్యూరాలజీ విభాగాధిపతి**
**నారాయణ హాస్పిటల్**

- ద్రవపదార్థాలు ఇవ్వడానికి ప్రయత్నించకండి.

## చికిత్సా పద్ధతులు

- యాంటీకన్వల్సెన్స్ అనబడే మందులను ఉపయోగించటం
- మూర్ఛవ్యాధి కోసం అత్యాధునిక చికిత్సా పద్ధతులతో సూచించిన కెటోజెనిక్ ఆహారం – అధిక కొవ్వు మరియు తక్కువ పిండి పదార్థాలతో కూడిన ఆహారం ఉంది, ఇది ప్రధానంగా మందులకు ప్రతిస్పందించని పిల్లలకు సిఫారసు చేయబడుతుంది.
- మూర్ఛవ్యాధిని ప్రేరేపించబడే మెదడులోని భాగాన్ని (ఎపిలెప్టిక్ ఫోకి) తొలగించటం.
- వేగస్ నాడిని ప్రేరేపించడం, ఇందులో మూర్ఛల సంఖ్యను తగ్గించడానికి మెడలో ఉన్న వేగస్‌ను ప్రేరేపించడానికి గుండె పేస్‌మేకర్ లాంటి ఎలక్ట్రికల్ పరికరాన్ని అమర్చడం జరుగుతుంది.


### అపోహలు

- మూర్ఛవ్యాధి ముట్టుకోవడం ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే అంటువ్యాధి అని భావించడం జరుగుతుంది.
- ఈ పరిస్థితి కేవలం పిల్లలను మాత్రమే ప్రభావితంచేస్తుందని భావించబడుతున్నది.
- దీర్ఘ సమయాలు పనిచేయటం/ కంప్యూటర్‌లో గేమ్స్ ఆడటం లాంటి కార్యకలాపాలకు దూరంగా ఉండండి. ఎక్కువ ఎత్తు ప్రదేశాలకు ఎక్కడం, బకింగ్ చేయటం మరియు ఒంటరిగా ఈదటం చేయకుండా ఉండండి.

### వాస్తవాలు

- మూర్ఛవ్యాధి అంటువ్యాధి కాదు, ఇది మెదడులో జరిగే అసాధారణ కార్యకలాపాల ఫలితంగా ఏర్పడే ఒక వ్యాధి.
- స్కీయింగ్, స్కేటింగ్ లేక గుర్రపుస్వారీ వంటి ప్రమాదావకాశం గల కార్యకలాపాల సమయం లో హెల్మెట్‌లు ఉపయోగించడం ద్వారా తలకు గాయాలు తగిలే అవకాశాలు తగ్గించుకోండి.
- ఈ వ్యాధి గురించి స్వయంగా మీరు మరియు మీ కుటుంబ సభ్యుల అవగాహన కలిగి ఉండండి.
- నివారణ మరియు స్వయం సహాయం

# రొమ్ము క్యాన్సర్ పై అవగాహన



**రొమ్ము క్యాన్సర్** స్త్రీలలో సాధారణముగా వచ్చే వ్యాధులలో ఒకటి. ప్రపంచంలో క్యాన్సర్ మూలంగా చనిపోతున్న మహిళలలో రొమ్ము క్యాన్సర్ రెండవస్థానంలో ఉంది. దీనిపై అవగాహన ప్రాథమిక దశలో గుర్తించడం ద్వారా ఈ మరణాలను చాలా వరకూ తగ్గించవచ్చు.




సగటున ప్రతి 2 నిమిషములకు ఒక మహిళలో రొమ్ము క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ జరుగుతున్నది. కావున దీనిపై మహిళలలో అవగాహన కల్పించేందుకు మరియు చైతన్య పరిచేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం అక్టోబరు నెలను పూర్తిగా రొమ్ము క్యాన్సర్ గురించి తెలుసుకొనే అవగాహన మాసంగా ప్రకటించింది. గులాబి రంగు రిబ్బను రొమ్ము క్యాన్సర్ అంతర్జాతీయ చిహ్నంగా పరిగణింపబడుతుంది.

ఈ సందర్భంగా నారాయణ మెడికల్ కళాశాల హాస్పిటల్ వారు రొమ్ము క్యాన్సర్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణ హాస్పిటల్ గైనకాలజి విభాగాధిపతి డా॥ కలికి హైమావతి గారు మాట్లాడుతూ ఈ రొమ్ము క్యాన్సర్ రావడానికి జన్యుపరమైన కారణాలు, ఊబకాయం, మధ్యపానం, ధూమపానం మొదలైనవి ప్రధాన కారణాలుగా వివరించారు. యుక్త వయస్సు నుంచే ప్రతి మహిళా ప్రతి నెలా నెలసరి అయిన తరువాత తమతమ వక్షోజాలను తావే పరీక్షించుకొనుట ఎంతైనా అవసరమని (Self Breast Examination) తమ వక్షోజాల పరిమాణంలో తేడాలు, చనుమొనల నుంచి అసాధారణమైన ద్రవములు స్రవించుట, వక్షోజాలలో ఏమైనా గడ్డలు ఉన్నయేమో చూసుకుని తేడా ఉన్నచో డాక్టరును సంప్రదించి పరీక్ష చేయించుకొనుట (Clinical Breast Examination) ముఖ్యమని తెలిపారు.

మెమోగ్రామ్ అనే పరీక్ష ద్వారా కూడా రొమ్ము క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తించవచ్చు. ఇందువలన 40-49 సం॥ల వయస్సులో ప్రతి రెండు సం॥లకు ఒకసారి, 50 సం॥లు దాటిన తరువాత ప్రతి సంవత్సరం మెమోగ్రామ్ చేయించుకోవడం అవసరం. ప్రాథమిక దశలో వ్యాధినిర్ధారణ చేసి చికిత్సను అందించడం ద్వారా రొమ్ము క్యాన్సర్ కారణంగా సంభవించే మరణాల నుంచి కాపాడుకోవచ్చునని తెలిపారు.

ఈ సదస్సులో నారాయణ మెడికల్ కళాశాల డీన్ డా॥ సూర్యప్రకాశ్ రావు గారు, ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ ఎన్. సతీష్ కుమార్ గారు, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బిజురవీంద్రన్ గారు, AGM Ch.భాస్కర్ రెడ్డి గారు, ఇతర వైద్యులు, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుండె వ్యాధుల శస్త్రచికిత్సలపై అవగాహన



**సాధారణంగా హృద్రోగులకు శస్త్రచికిత్స అనేది వారి జీవితం కాపాడి మరలా జనజీవన స్రవంతిలో ఇంతకు ముందుకంటే చురుకుగా కలిసి పోవడానికి జరిగే అద్భుతమైన ప్రక్రియ.**

ఈ శస్త్రచికిత్సల్లో రోగుల వయస్సు పుట్టినప్పటి వారి నుండి 95 నుంచి 100 సంవత్సరాల వారి వరకు కూడా ఉండవచ్చు. అనగా వయస్సు తో నిమిత్తం లేకుండా ఈ శస్త్రచికిత్సను సురక్షితంగా జరిపించుకోవచ్చు. ఈ శస్త్రచికిత్సలు ఐదు రకాలుగా ఉంటాయి. అవి 1. బైపాస్ సర్జరీ (CABG), 2. కవాటాల మార్పిడి (Valve Replacement), 3. గుండెలో రంధ్రం, 4. హార్ట్ ఫెల్యూర్‌కు చేసే శస్త్రచికిత్సలు, 5. గుండెలో కణిత.

### 1. బైపాస్ సర్జరీ :

హార్ట్‌ఎటాక్ వచ్చిన వారికి మొదటగా కార్డియాలజిస్ట్ అడ్మిట్



చేసుకుని పరీక్షలు నిర్వహించి, యాంజియోగ్రామ్ అను పరీక్ష ద్వారా ఆపరేషన్ అవసరం అనుకున్నపుడు కార్డియోథొరాసిక్ సర్జన్ ద్వారా బైపాస్ ఆపరేషన్ జరిపించడం వలన ఆ రోగి యొక్క జీవితం మరో 20 సంవత్సరములు పొడిగించడానికి అవకాశం ఉంటుంది.

### 2. కవాటాల మార్పిడి :

మన భారతదేశంలో గుండెలో ఉన్న 4 కవాటాలలో మైట్రల్ వాల్వ్ మరియు అయోర్టిక్ వాల్వ్ మూసుకుపోవడం లేదా లీక్ అవడం జరిగినపుడు కార్డియాలజిస్ట్ వాటిని పరీక్షించి మందులతోటి నయం చేయుటకు ప్రయత్నించెదరు. ఆ ప్రయత్నం సరిపోనపుడు కార్డియోథొరాసిక్ సర్జన్ వద్దకు పంపించి కవాటాల మార్పిడి ఆపరేషన్ ద్వారా వారి జీవితం సుఖమయంగా ఉండేటట్లు చేయవచ్చు. ఈ కవాటాల మార్పిడి జరిగిన రోగులకు మెకానికల్ వాల్వ్ వాడిన ఎడల జీవితాంతము ఆ కవాటము బాగా పనిచేయుటకు ఒక టాబ్లెట్ వాడాలి అలాగే ఆకుకూరలు, టమోటో, క్యాలిఫ్లవర్, క్యాబేజిని వారి ఆహారంలో లేకుండా చూసుకోవాలి.

### 3. గుండెలో రంధ్రం :

గుండెలో రంధ్రం ఉన్నవారు సాధారణ రంగులో మరియు నీలి రంగులో ఉండుటకు అవకాశం ఉంటుంది. వీరిలో కొంతమందికి పుట్టిన రోజునే కార్డియాలజిస్ట్‌లు పరీక్ష చేసి అదే రోజు కార్డియోథొరాసిక్ సర్జన్ ద్వారా ఆపరేషన్ చేయాల్సిన పరిస్థితి ఉంటుంది. అలాంటి వారికి అదే రోజు శస్త్రచికిత్స నిర్వహిస్తే వారుకూడా సాధారణంగా అందరు పిల్లలలాగే పెరగవచ్చు. ASD అనునది సర్వ సాధారణంగా గుండెలో రంధ్రం ఉండే వ్యాధి దీనికి కార్డియోథొరాసిక్ సర్జన్ ద్వారా శస్త్రచికిత్స అందిస్తే వ్యాధి సమస్య శాశ్వతంగా నయమవుతుంది. అనంతరం వారు తోటి పిల్లలతోటి స్కూలుకు వెళుతూ, ఆడుకుంటూ, ఎదుగుతూ సాధారణ జీవితాన్ని గడపవచ్చు.

### 4. హార్ట్ ఫెయిల్యూర్ (గుండె బలహీనత) :

హార్ట్ ఫెయిల్యూర్ అను పరిస్థితికి మందులు, పరికరములు మరియు హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ అను క్లిష్టమైన ఆపరేషన్లు సుక్షితంగా జరుగుతున్నాయి.

### 5. గుండెలో కణిత :


అన్నీ అవయవముల లాగానే గుండెలో కూడా కణితలు ఏర్పడే అవకాశం ఉంది. ఇందులో క్యాన్సర్ కానివి, క్యాన్సర్ అయినవి అను రెండు రకములుగా ఉంటాయి. క్యాన్సర్ కాని కణితలకు కార్డియోథొరాసిక్ సర్జన్ ద్వారా అందించే శస్త్రచికిత్స ద్వారా తొలగించబడతాయి. తరువాత సాధారణ జీవితం గడపడానికి అవకాశం ఉంది.

గుండె ఆపరేషన్ల తరువాత రోగులు సాధారణ జీవితం గడపవచ్చు, మూడు నెలల తరువాత కొంతమంది రోగులు ఫుట్‌బాల్ వంటి క్రీడలలో కూడా పాల్గొనడం మనం గమనించవచ్చు, ఈ శస్త్రచికిత్స రోగికి ఏమాత్రం నొప్పి అనునది తెలియకుండా చేయు అద్భుతమైన ప్రక్రియ, ఆపరేషన్ అయిన కొంత కాలం తరువాత కొంత మంది రోగులు వారు చెప్పుకుంటే గానీ గుండె ఆపరేషన్ అయినది అనే విషయం పరులకు తెలియదు. MICS అను పద్ధతి ద్వారా జరిగే గుండె శస్త్రచికిత్స. రోగులు ఆపరేషన్ అయిన పది రోజులలోనే జనజీవన స్రవంతిలో కలిసిపోవడానికి బాగుగా



తోడ్పడుతుంది. గుండె రోగి యొక్క జీవితాన్ని సుఖమయంగా, బాధలు లేకుండా ఆరోగ్యంగా జీవించడానికి తోడ్పడుతుందని తెలుసుకోవచ్చు అలాగే ఈ శస్త్రచికిత్సలు నిస్సందేహంగా చేయించుకొనవచ్చు.


తెలుసుకుందాం..!



డా॥ చుందూరు కోదండపాణి రామానుజదాసుడు
కార్డియోథొరాసిక్ సర్జన్, నారాయణ హాస్పిటల్

# మెదడులో క్లిష్టమైన ఎన్యూరిజం మరియు AVM కు 12 గం॥ల పాటు జరిగిన శస్త్రచికిత్స విజయవంతం

కడపజిల్లా, శింగనమల కు చెందిన వెంకటస్వామి(50) గత తొమ్మిది నెలలుగా తీవ్రమైన తలనొప్పితో బాధపడుతూ, నారాయణ హాస్పిటల్ న్యూరోసర్జరీ విభాగంలోని ప్రముఖ న్యూరో సర్జన్ డా॥ సాయికిరణ్ గారిని కలవడం జరిగింది. డా॥ సాయికిరణ్ అతనికి అవసరమైన పరీక్షలు చేసి (MRI, Angiogram) మెదడుకు సంబంధించిన రక్తనాళంలో ఎన్యూరిజం (DACA aneurysm) మరియు ఏవీఎం (Arteriovenous malformation) ఉన్నట్లు వీటివలన మెదడులో రక్తస్రావం జరిగినట్లు గుర్తించి, ఏవీఎం మరియు ఎన్యూరిజం కు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు.




ఈ సందర్భంగా డా॥ సాయికిరణ్ మాట్లాడుతూ మెదడులో క్లిష్టమైన ప్రదేశంలో ఉన్న ఎన్యూరిజం మరియు ఏవీఎం కు ఒకేసారి విజయవంతంగా శస్త్రచికిత్స చేయటం జరిగిందని, న్యూరో నావిగేషన్ సిస్టం (Medtronic S7) ద్వారా AVM మరియు ఎన్యూరిజం ఉన్న ప్రదేశంను ఖచ్చితంగా నిర్ధారించటం వలన శస్త్రచికిత్స సురక్షితంగా చేయగలిగామని, Indocyanine green video angiography సదుపాయం అందుబాటులో ఉన్నందున శస్త్రచికిత్స విజయవంతంగా జరిగినట్లు అపరేషన్ సమయంలోనే గుర్తించడం జరిగిందని, శస్త్రచికిత్స సమయంలో అధిక రక్తస్రావం జరిగే అవకాశం ఉన్నందున ఈ శస్త్రచికిత్స చాలా క్లిష్టమైనదని శస్త్రచికిత్సకు దాదాపు 12 గంటలు పట్టిందని, శస్త్రచికత్స తరువాత పేషంట్ పూర్తిగా కోలుకున్నాడని తెలిపారు.

హై ఎండ్ ఆపరేటివ్ మైక్రోస్కోప్ (Leica OH6) న్యూరో వ్యాస్కులర్ డాప్లర్, న్యూరో నావిగేషన్ సిస్టం వంటి అత్యాధునిక వైద్య పరికరాలు నారాయణ హాస్పిటల్ లో అందుబాటులో ఉండడం వలన ఇటువంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలు విజయవంతంగా చేయగలు గుతున్నామని, ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించడం వెనుక న్యూరోసర్జన్ డా॥ కిరణ్ కుమార్ మరియు డా॥ అనిల్ సారథ్యంలోని నిష్ణాతులు మరియు అనుభవజ్ఞులు అయిన న్యూరో అనస్థీషియా బృందం కృషి ఉందని తెలిపారు.



డా॥ ఎస్.ఎ. సాయి కిరణ్
అసోసియేట్ ప్రొఫెసర్
న్యూరోసర్జరీ విభాగం
నారాయణ హాస్పిటల్

ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ ఎస్. సతీష్ కుమార్, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బిజురవీంద్రన్ గార్లు మాట్లాడుతూ ఈ క్లిష్టమైన శస్త్రచికిత్స ఎంతో ఖర్చుతో కూడుకున్నదని, చెన్నై వంటి నగరాలలో 5 లక్షలకు పైగా ఖర్చు అవుతుందని, ఈ శస్త్రచికిత్సను డా॥ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా నిర్వహించడం జరిగిందని, నెల్లూరు మరియు పరిసర జిల్లాల ప్రజలకు ఇటువంటి క్లిష్టమైన వైద్య సేవలు అందుబాటులో ఉంచాలన్న సంకల్పంతో అత్యంత ఖరీదైన వైద్య పరికరాలను, అనుభవజ్ఞులైన డాక్టర్లను న్యూరోసర్జరీ మరియు న్యూరోఅనస్థీషియా విభాగాలలో అందుబాటులో ఉంచామని తెలిపారు.

## మా విన్నపము

అనేక ఆరోగ్య లోపాలతో వచ్చే లక్షల మంది ప్రజలకు మెరుగైన వైద్యసేవలందిస్తూ...
వారిని పూర్తి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్ది / దిద్దుతూ...
అనేక పథకాలతో ఎంతో మందికి ఊరట కలుగచేస్తున్న

నారాయణ హాస్పిటల్
మీ విలువైన సూచనలు అందుకోవాలని కోరుకుంటుంది.

గతంలో వైద్య సేవలందుకున్న వారు / ప్రస్తుతం సేవలు పొందుతున్నవారు మీ సలహాలు ఈ క్రింది వాట్సాప్, ఈ మెయిల్‌కు క్లుప్తంగా పంపగలరు

9640100555
feedback@narayanamedicalcollege.com

మీ సందేశం మా మరింత మెరుగైన సేవలకు సంకేతం...

సి.హెచ్. భాస్కర్ రెడ్డి
ఏ.జి.యం.
నారాయణం హాస్పిటల్

ప్రశ్న - సమాధానం

# కంటి పాప రక్షణ కోసం...



డా॥ కుమార్ అమృత్
అసోసియేట్ ప్రొఫెసర్
కంటి వ్యాధుల చికిత్సా విభాగం

ప్ర : డయాబిటిక్ రెటినోపతిని ముందుగా గుర్తించడం ఎలా?

జ : పేషంట్ తనకు తానుగా ఈ వ్యాధిని గుర్తించడం సాధ్యం కాని పని. దీనిని గుర్తించడానికి ఒకే ఒక మార్గం డైలేటెడ్ రెటినల్ ఎగ్జామినేషన్ (కంటిపాపను పెద్దదిగా చేసి రెటినా పరీక్ష చేయడం)

ప్ర : డయాబిటిక్ రెటినోపతి యొక్క లక్షణాలు ఏమిటి ?

జ : ఈ వ్యాధికి ఎర్లీ వార్నింగ్ సైన్స్ (ముందుగానే హెచ్చరించు లక్షణాలు) ఏమీ ఉండవు. ఆఖరి దశలలో దీని లక్షణాలు కనిపిస్తాయి. అస్మాత్తుగా కంటిచూపు పోవడం, నల్లటి చుక్కలు కనిపించడం కొన్ని లక్షణాలు. ఇవన్నీ కంటిలో తీవ్ర రక్తస్రావం అయినప్పుడు కనిపించే లక్షణాలు (రెటినాలో సూక్ష్మభాగం వాపు) వచ్చినపుడు చూపు మందగిస్తుంది.

ప్ర : నేను రెటినా స్పెషలిస్టు వద్దకు వెళ్లినప్పుడల్లా నా కంట్లో చుక్కల మందు వేసి ఒక గంటసేపు కూర్చోబెడతారు. అది ఎందుకు ? అది అంత అవసరమా ?

జ : అవును, రెటినా పరీక్షకు చాలా అవసరం. ఈ చుక్కల మందు కంటిపాపను పెద్దదిగా చేసి రెటినా యొక్క వివిధ భాగాలను పరీక్ష చేయుటకు వీలు కల్పిస్తుంది.

ప్ర : రెటినల్ సర్జరీ అంటే ఏమిటి... అది ఎప్పుడు అవసరం ?

జ : రెటినాను కొద్దిగానైనా బతికించడానికి చేసే చికిత్సను విట్రియో రెటినల్ సర్జరీ అంటారు. కాంప్లికేటెడ్ స్టేజీలలో దీని అవసరం పడుతుంది. ఇది ఆఖరి ప్రయత్నం అన్ని దారులు మూసుకుపోయి ఇక ఏమీ చేయలేని పరిస్థితుల్లో ఇది చేస్తారు. దీని ఫలితాలు చాలా నిరాశజనకంగా ఉంటాయి. దీని అవసరం రాకుండా చూసుకోవడం ఉత్తమం.

# మాట మారింది కదూ...



డా॥ రాహుల్
సీనియర్ రెసిడెంట్
ENT వ్యాధుల చికిత్సా విభాగం

ప్ర : గొంతు బొంగురు పోవడానికి కారణాలు ఏమిటి ?

జ : మన గొంతులో స్వరపేటిక, దానిలో రెండు ఒకల్ కార్డ్‌లు ఉంటాయి. వీటి అంచులు సున్నితంగా ఉంటాయి. ఇవి సాఫీగా ఉండి, వాటి మీద ఎటువంటి ఎత్తువల్లాలు లేనంత కాలం మృధుమధురంగా సంభాషించవచ్చు, పాటలు పాడవచ్చు. శబ్దం ఒకల్ కార్డ్‌ల నుండి వెలువడిన తరువాత నాలుక, పెదవులు ఆ శబ్దాన్ని మాటగా మారుస్తాయి. ఒకల్ కార్డ్స్‌కు ఇన్‌ఫెక్షన్ వచ్చినా, వాటి ఆకృతి మారినా, స్వరంలో అపశృతి వచ్చి గొంతు బొంగురుపోతుంది. గొంతు రాపుడునే లారింజైటిస్ అంటారు.

ప్ర : ఎలర్జీ అంటే ఏమిటి ?

జ : ఉన్నట్లుండి గొంతు గరమవుతుంది. మరుసటి రోజు ముక్కు నుండి నీరు రావడం ప్రారంభమై జలుబు చేస్తుంది. మరొకరికి హఠాత్తుగా కళ్లు ఎర్రబడి నీరు కారడం ప్రారంభమవుతుంది. మరొకరికి కారణం లేకుండా ఒళ్లు వెచ్చబడి ఆయాసంగా ఉంటుంది. శ్వాస వదిలేటప్పుడు పిల్లికూతలవంటి శబ్దం వస్తూ ఉంటుంది. ఇంకొకరికి కాళ్లు, చేతులు వేళ్ల మధ్య దురద ప్రారంభమవుతుంది. ఇవన్నీ ఒకే కారణం వల్ల వస్తాయి. అదే ఎలర్జీ.

# పళ్ళు కొరుక్కోవడం మాన్పించాలి...



డా॥ షేక్ సుభాని
అసిస్టెంట్ ప్రొఫెసర్
మానసిక వ్యాధుల చికిత్సా విభాగం

ప్ర : బ్రూక్సిజమ్ అంటే ఏమిటి ?

జ : కోపముతో కాక నిద్రలో మనం అప్పుడప్పుడు పళ్లు కొరుకుతుంటాం. రాత్రిళ్లు పిల్లలు మరీ కొరుకుతుంటారు తెలియకుండానే అది వ్యాధి... మరి రాత్రులు ఇలా పళ్లు కొరుక్కోవడం నిజంగా భయపడవలసినదా ! ... అవును దీన్ని బ్రూక్సిజమ్ అంటారు. తమ పళ్లు తామే అస్తమానం కొరుక్కోవడం కొంతమందిలో అలవాటుగా మారుతుంది. చాలా మంది తల్లిదండ్రులు పిల్లలలో ఇది చూసి పట్టించుకోరు. సాధారణంగా ఇది మానసిక ఒత్తిడివల్ల తెలియకుండానే వస్తుంది. కాని పిల్లలలో మానసిక ఒత్తిడి పని వయస్సులో ఉండదు. కానీ చదువు బరువవుతున్న వయసులో ఉండవచ్చు. అలవాటుగా మారవచ్చు. కొంత మంది పిల్లలలో పళ్లు సరిగా తయారవనపుడు వచ్చే ఇబ్బంది భావన వల్ల పళ్లు కొరుకుతుంటారు. దంత వైద్యులు దీనిని పళ్లలో వచ్చే మార్పుగా భావిస్తారు. పళ్లలో ఏర్పడే హెచ్చు తగ్గుల వల్ల పిల్లలలో వచ్చే రాపిడికి తెలియకుండానే నిద్రలోనూ, మామూలుగాను పళ్లు కొరుకుటుంటారు. ఇది అలవాటుగా మారకూడదు.

# మహిళలకు పెద్ద సమస్యే కానీ...



డా॥ కలికి హైమావతి
ప్రొఫెసర్ & హెచ్‌వోడి
కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల చికిత్సా విభాగం

ప్ర : ఎండోమెట్రియోసిస్ అంటే ఏమిటి ?

జ : నొప్పి..నొప్పి..నొప్పి... ఎండోమెట్రియోసిస్‌ను ఒక్క ముక్కలో చెప్పమంటే బాధితులు ఇంతకు మించి వర్ణించలేరు. నెలసరిలో నొప్పి, దానికి ముందు నొప్పి, ఆ తర్వాత నొప్పి. ముదిరిన కొద్దీ రోజంతా నొప్పి. నెలంతా... నిరంతరం నొప్పి. ఆధునిక మహిళ ఎదుర్కొంటున్న పెద్ద సమస్య ఈ ఎండోమెట్రియోసిస్. గుర్తించటం తేలిక కాదు. గుర్తించినా పూర్తిగా నయం కాదు. చికిత్స అంత సులభం కాదు. యుక్త వయస్సు ఆడపిల్లల నుంచి మధ్య వయస్సు స్త్రీల వరకూ ఎంతో మంది అనుభవిస్తున్న ఈ తీవ్ర వేదనకు అంతులేదు. అయితే ఇప్పుడు పరిస్థితి మారింది. చికిత్సల్లోనూ కొంత పురోగతి వచ్చింది. ముఖ్యంగా ఈ సమస్యను ఎంత త్వరగా గుర్తిస్తే అంత మేలు. దీనిపై ఎంత అవగాహన పెంచుకుంటే అంత మంచిది. స్త్రీ గర్భాశయం లోపల ఉండే అద్భుత నిర్మాణం ఎండోమెట్రియం పొర. నెలనెలా హార్మోన్ల ప్రేరణకు స్పందిస్తూ... గర్భాశయం గోడలకు అనుకుని.. ఈ పొర మందంగా పెరుగుతుంది. ఒకవేళ మహిళ గర్భం ధరిస్తే, బిడ్డ గర్భంలో కుదురుకునేందుకు సిద్ధమయ్యే చక్కటి పాన్పు ఇది. ఒక వేళ మహిళ గర్భం ధరించకపోతే ఇది విడవడి రుతుస్రావం రూపంలో బయటకు వచ్చేస్తుంది. రుతుక్రమంలో భాగంగా మళ్లీ ఈ పొర పెరగడం ఆరంభమవుతుంది. స్త్రీ శరీరంలో ఇది నెలనెలా, నిరంతరాయంగా జరుగుతుండే సహజసిద్ధమైన ప్రక్రియ. కానీ కొందరు స్త్రీలలో ఈ ఎండోమెట్రియం పొర గర్భాశయం లోపలే కాదు... దాని బయట కూడా పొత్తికడుపులో అక్కడక్కడ, ఇతరత్రా చోట్ల పెరుగుతూ... నొప్పితో తీవ్ర సమస్యలు తెచ్చిపెడుతుంది. దీని పేరే ఎండోమెట్రియోసిస్. దీని ప్రధాన లక్షణం నొప్పి.

# మూత్ర ఇన్‌ఫెక్షన్‌కు యాంటీబయాటిక్ తప్పనిసరి



డా॥ ఎన్. మల్లికార్జున రెడ్డి
ప్రొఫెసర్ & హెచ్‌వోడి
యూరాలజి విభాగం

ప్ర : మా బాబుకు మూడు నెలలు. వాడికి ఇటీవల పదేపదే జ్వరం వస్తోంది. డాక్టరుకు చూపిస్తే యూరినరీ ఇన్ఫెక్షన్ ఉన్నందువలన ఇలా తరచూ జ్వరం వస్తున్నట్లు చెప్పారు. ఇంత చిన్న పిల్లల్లోనూ యూరినరీ ఇన్ఫెక్షన్స్ వస్తుంటాయా ? మాకు తగిన పరిష్కారం చెప్పండి.

జ : మీరు చెప్పిన లక్షణాలను బట్టి మీ బాబుకు 'యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్' గా చెప్పవచ్చు. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్స్ నెలల పిల్లలకు చాలా సాధారణంగా వస్తుంటాయి. ఏడాది లోపు వయసుండే చిన్నపిల్లల్లో యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లు మగ పిల్లల్లోనే ఎక్కువ. అయితే పిల్లల్లో వయసు పెరిగే కొద్దీ ఈ పరిస్థితి తారుమారై.... మగ పిల్లల కంటే ఆడపిల్లల్లోనే ఇవి ఎక్కువగా కనిపిస్తుంటాయి.

చిన్నపిల్లల్లో యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లకు అనేక కారణాలుంటాయి. వయసు, జెండర్, అనువంశీకంగా కనిపించడం, వ్యాధి నిరోధక శక్తి, మూత్రకోశ అంతర్గత అవయవ నిర్మాణంలో ఏవైనా తేడాలు ఉండడం, మూత్రవిసర్జన తర్వాత ఎంతో కొంత మూత్రం లోపలే మిగిలిపోవడం (వాయిడింగ్ డిస్‌ఫంక్షన్), మలబద్ధకం, వ్యక్తిగత పరిశుభ్రత సరిగా పాటించకపోవడం వంటి అనేక అంశాల కారణంగా యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది.

లక్షణాల ఆధారంగా కొన్నిసార్లు యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లను నిర్ధారణ చేయడం ఒకింత కష్టమే. ఎందుకంటే వీటి లక్షణాలు నిర్దిష్టంగా ఉండక వేర్వేరుగా కనిపిస్తుంటాయి. అంటే కొన్ని లక్షణాలు సెప్సిస్, గ్యాస్ట్రోఎంటరైటిస్‌లా కూడా ఉంటాయి. ఒక యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ ఉన్న పిల్లల్లో జ్వరం, తేలిగ్గా చిరాకు పడుతుండటం, సరిగా ఆహారం తీసుకోకపోవడం, వాంతులు, నీళ్లవిరేచనాలు, మూత్రవిసర్జన సమయంలో నొప్పి, పొత్తికడుపులో నొప్పి, చుక్కలుగా మూత్రం పడటం వంటి లక్షణాలతో దీన్ని గుర్తించవచ్చు.

పిల్లల్లో మరీ ముఖ్యంగా నెలల పిల్లల్లో యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్‌ను డయాగ్నోజ్ చేసినపుడు వారిలో మూత్రకోశ వ్యవస్థ (జెనిటో యూరినరీ సిస్టమ్)కు సంబంధించి ఏవైనా లోపాలు (అబ్‌నార్మాలిటీస్) ఉన్నాయేమో పరీక్షించడం తప్పనిసరి. ఉదాహరణకు ఇలాంటి పిల్లల్లో ఫైమోసిస్, వెసైకో యూరేటరీ రిఫ్లక్స్ (వీయూఆర్), కిడ్నీ అబ్‌నార్మాలటీస్ వంటి సమస్యలు ఉన్నపుడు వాళ్లకు యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్స్ వచ్చే అవకాశాలు ఎక్కువ. కాబట్టి పిల్లల్లో పదేపదే యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్స్ కనిపిస్తే తప్పనిసరిగా కంప్లీట్ యూరినరీ ఎగ్జామినేషన్ విత్ కల్చర్ పరీక్ష, అల్ట్రాసౌండ్ స్కానింగ్, ఎమ్‌సీయూజీ, మూత్ర పిండాల పనితీరు తెలుసుకోవడానికి న్యూక్లియర్ స్కాన్ వంటి పరీక్షలతోపాటు రీనల్ ఫంక్షన్ పరీక్షలు తప్పక చేయించాలి. పిల్లలకు ఏవైనా అవయవ నిర్మాణపరమైన లోపాలు (అనటామికల్ అబ్‌నార్మాలిటీస్) ఉన్నట్లు బయటపడితే వాటికి అవసరమైన సమయంలో సరైన శస్త్రచికిత్స చేయించాల్సి ఉంటుంది. ఇక ఇన్ఫెక్షన్ ను తగ్గించడానికి తప్పనిసరిగా యాంటీబయాటిక్స్‌తో చికిత్స చేయడం చాలా ముఖ్యం. అలాగే చిన్నపిల్లలకు యూరినరీ ఇన్ఫెక్షన్ పదేపదే వస్తున్నపుడు కిడ్నీకి ఇన్ఫెక్షన్ సోకకుండా నివారించడానికి మూడు నుంచి ఆరు నెలల పాటు తప్పనిసరిగా ప్రొఫిలాక్టిక్ యూరినరీ యాంటీబయాటిక్స్ వాడాల్సి ఉంటుంది. కొద్దిగా పెద్ద పిల్లల విషయానికి వస్తే వారిలో మలబద్ధకం లేకుండా చూడటం, తరచూ మూత్రవిసర్జన చేసేలా చూడటంతోపాటు మంచినీళ్లు, ద్రవపదార్థాలు ఎక్కువగా తాగేలా వారికి అలవాటు చేయడం అవసరం, మీరు పై విషయాలపై అవగాహన పెంపొందించుకొని, మీ పిల్లల వైద్య నిపుణుడి ఆధ్వర్యంలో చికిత్సను కొనసాగించండి.

## డిసెంబర్ నెలలో నిర్వహించు ఉచిత వైద్య శిబిరాల వివరాలు

### సూపర్ స్పెషాలిటీ క్యాంపులు

| తేది | ప్రదేశం/సంప్రదించవలసిన ఫోన్ నెం. | డాక్టరు / విభాగం |
|---|---|---|
| 10/12/19 | నాయుడుపేట,నెల్లూరుజిల్లా ఫోన్:7331168823 | నెఫ్రాలజి, యూరాలజి |
| 19/12/19 | కందుకూరు, ప్రకాశంజిల్లా ఫోన్:7331170054 | మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజి కార్డియాలజి |

### అవుట్ రిచ్ క్లినిక్స్

| తేది | ప్రదేశం/సంప్రదించవలసిన ఫోన్ నెం. | విభాగం | డాక్టరు/ స్థలము |
|---|---|---|---|
| 01/12/19 | ఆత్మకూరు,నెల్లూరుజిల్లా ఫోన్:7331170047 | నెఫ్రాలజి | డా॥ కె.ప్రవీణ్‌కుమార్ M.D. D.M (Nephrology) వెంకటేశ్వర ప్రజావైద్యశాల,సోమశిలరోడ్డు,ఆత్మకూరు. |
| 08/12/19 | నాయుడుపేట, నెల్లూరుజిల్లా ఫోన్:7331168823 | కార్డియాలజి | డా॥ ఎం.లక్ష్మీశ్రీనివాస్ కుమార్ M.D. D.M (Cardiology) లక్ష్మీరాం ప్రజా వైద్యశాల,కాళహస్తిరోడ్డు,నాయుడుపేట |
| 15/12/19 | ప్రొద్దుటూరు, వైఎస్సార్ కడపజిల్లా ఫోన్:7331170047 | న్యూరాలజి | డా॥ ఎన్.ఎస్.సంపత్‌కుమార్ M.D. D.M (Neurology) రెయిన్‌బో డయాగ్నస్టిక్ సెంటర్, సూపర్‌మార్కెట్‌రోడ్డు |
| 22/12/19 | సూళ్లూరుపేట, నెల్లూరుజిల్లా ఫోన్:7331168823 | కార్డియోథొరాసిక్ సర్జరీ | డా॥ చుండూరు కోదండపాణిరామానుజదాసుడు M.S. M.ch (CTVS) చక్రపాణి హస్పిటల్,పోలీస్‌స్టేషన్‌ఎదురు,సూళ్లూరుపేట |
| 29/12/19 | పీలేరు,చిత్తూరుజిల్లా ఫోన్:7331170046 | కార్డియాలజి విభాగం | డా॥ ఎస్.కె. రెడ్డిబాషా M.D. D.M (Cardiology) పీలేరు, చిత్తూరుజిల్లా. |

### మల్టీ స్పెషాలిటీ క్యాంపులు

| తేది | ప్రదేశం/సంప్రదించవలసిన ఫోన్ నెం. | విభాగం |
|---|---|---|
| 04/12/19 | వెంకటరెడ్డిపల్లి, వైఎస్సార్‌కడపజిల్లా ఫోన్:7331168823 | జనరల్ మెడిసిన్,జనరల్‌సర్జరీ,ఈ.ఎన్.టి |
| 05/12/19 | రాజుగుంట,చిత్తూరుజిల్లా ఫోన్:7331170048 | పల్మనాలజి,ఆప్తమాలజి,ఆర్థోపెడిక్స్ |
| 06/12/19 | తాళ్లూరు, ప్రకాశంజిల్లా ఫోన్:7331170053 | జనరల్ మెడిసిన్,ఆప్తమాలజి,ఆర్థోపెడిక్స్ |
| 09/12/19 | నారాయణ మాతృసేవా వైద్యశిబిరం-1 ఫోన్:7331170049 | కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల విభాగం |
| 09/12/19 | నారాయణ మాతృసేవా వైద్యశిబిరం-2 ఫోన్:7331170049 | కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల విభాగం |
| 11/12/19 | కర్లపూడి, చిత్తూరు జిల్లా ఫోన్:7331168824 | జనరల్ మెడిసిన్,జనరల్‌సర్జరీ,ఈ.ఎన్.టి |
| 12/12/19 | తిమ్మసముద్రం,చిత్తూరు జిల్లా ఫోన్:7331170048 | జనరల్ మెడిసిన్,ఆప్తమాలజి,ఆర్థోపెడిక్స్ |
| 13/12/19 | కట్టకిందపల్లి,ప్రకాశంజిల్లా ఫోన్:7331170053 | పల్మనాలజి, ఆప్తమాలజి,ఆర్థోపెడిక్స్ |
| 18/12/19 | కమలాపురం, వైఎస్సార్‌కడపజిల్లా ఫోన్:7331170047 | జనరల్ మెడిసిన్,ఆర్థోపెడిక్స్,ఆప్తమాలజి |
| 19/12/19 | సురమాల,చిత్తూరు జిల్లా ఫోన్:7331170048 | పల్మనాలజి, ఆప్తమాలజి,ఈ.ఎన్.టి |
| 20/12/19 | మూలపాడు, ప్రకాశం జిల్లా ఫోన్:7331170053 | జనరల్‌సర్జరీ,ఆర్థోపెడిక్స్,జనరల్ మెడిసిన్ |

### పాఠకులకు...

### వైద్యనిపుణులకు విజ్ఞప్తి...!

నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రచురింపబడుచున్న వైద్య నారాయణం ఆరోగ్య సమాచార స్రవంతి మాసపత్రికను ఆదరిస్తున్న పాఠక మహాశయులకు ధన్యవాదములు మా... మీ సమాచార స్రవంతి వృద్ధికి మీరందించే / తెలియజేసే సూచనలను సవినయంగా స్వీకరిస్తామని తెలుపుతూ... మీ సూచనలు సంక్షిప్తంగా దిగువ తెలిపిన ఫోన్ నెంబర్లకు స్వయంగా

- ఫోన్
- మెసేజ్
- వాట్స్‌యాప్
- ఈ-మెయిల్ ల

ద్వారా తెలియజేయగలరు

సి.హెచ్. భాస్కర్ రెడ్డి
అసోసియేట్ ఎడిటర్,
వైద్య నారాయణం
9490166200
cbhaskarreddy@narayanamedicalcollege.com


NAAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్

ప్రఖ్యాతి గాంచిన ఇన్సూరెన్స్ కంపెనీలచే క్యాష్‌లెస్ సదుపాయం

నారాయణ స్పెషాలిటీ హాస్పిటల్
చింతారెడ్డిపాళెం, నెల్లూరు.
Ph : 0861- 2317963, 64, 2324111



ఆధునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు మరియు ఇతర పారామెడికల్ సిబ్బంది సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి... నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

పడకలు : 1,580 ప్రత్యేక విభాగాలు : 25
ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200 ఆపరేషన్ థియేటర్లు : 23
బ్లడ్ బ్యాంకు (NABB గుర్తింపు పొందిన), 24 గంటల ఎమర్జెన్సీ, ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు

హాస్పిటల్‌లోని విభాగాలు

సూపర్ స్పెషాలిటీలు
- గుండె సంబంధిత వ్యాధుల విభాగం
- గుండె శస్త్రచికిత్సల విభాగం
- మెదడు నరాల చికిత్సల విభాగం
- మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సల విభాగం
- కిడ్నీ వ్యాధుల విభాగం
- మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్సల విభాగం
- ఎండో క్రైనాలజి విభాగం
- ఉదరకోశ వ్యాధుల విభాగం
- ఉదరకోశ శస్త్రచికిత్సల విభాగం
- ప్లాస్టిక్ సర్జరి విభాగం
- నియోనెటాలజి విభాగం

స్పెషాలిటీలు
- జనరల్ మెడిసిన్ విభాగం
- జనరల్ సర్జరీ విభాగం
- కీళ్ళు, ఎముకల విభాగం
- యాక్సిడెంట్ & ఎమర్జెన్సీ కేసుల విభాగం
- కాన్పులు మరియు గర్భకోశవ్యాధుల విభాగం
- చిన్నపిల్లల వ్యాధుల విభాగం
- కంటి వ్యాధుల విభాగం
- శ్వాసకోశవ్యాధుల విభాగం
- చెవి, ముక్కు, గొంతు వ్యాధుల విభాగం
- చర్మవ్యాధుల విభాగం
- మానసిక వ్యాధుల విభాగం
- దంత వ్యాధుల విభాగం
- రేడియాలజి విభాగం
- అనస్థీషియా విభాగం

సంప్రదించవలసిన అధికారులు
డా॥ ఎస్. విజయ్ కుమార్ (కో-ఆర్డినేటర్)
డా॥ ఎస్. సతీష్ కుమార్ (సి.ఇ.ఒ / ఇంఛార్జ్ మెడికల్ సూపరింటెండెంట్)
డా॥ వై.వి. ప్రభాకర్ (మెడికల్ అడ్మినిస్ట్రేటర్)
డా॥ బిజు రవీంద్రన్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)
డా॥ డి. రామ మోహన్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)
సి.హెచ్. భాస్కర్ రెడ్డి (ఎ.జి.ఎం)